నవభూమి
హైదరాబాద్
31 ఆగస్టు,2025 ఆదివారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in

# బాలయ్య దాతృత్వం

- బాలయ్య గొప్ప మనసు.. సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ. 50 లక్షలు సాయం
- కామారెడ్డి,జగిత్యాల జిల్లాల్లో వరద బీభత్సవంపై చలించిన బాలయ్య
- రైతులు పండించిన పంటంతా వరద పాలైందని ఆవేదన
- అభిమానుల కోసం ఏమైనా చేస్తాను..ప్రజల ముఖ్యమన్న బాలకృష్ణ



తెలుగు హీరోల మీద ఎందుకు అంత అభిమానం అందరికీ.. మిగతా హీరోల మీద ఎందుకు ఉండదు అంటే.. అభిమానులకే కాదు తమ ప్రజలకు కష్టమొచ్చింది అని తెలిస్తే చాలు.. తెలుగు హీరోలే మొదట అండగా నిలబడతారు. ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా.. మేము ఉన్నాము అని ధైర్యాన్ని అందిస్తారు. అభిమానులను సొంత కుటుంబంగా చూసుకుంటారు. మొన్నటికి మొన్న మెగాస్టార్ చిరంజీవి ఏపీ వరదల కారణంగా నిరాశ్రయులైన కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు కోటి రూపాయలు విరాళంగా ఇచ్చిన విషయం తెల్సిందే. ఇక ఇప్పుడూ నందమూరి బాలకృష్ణ కూడా తన గొప్ప మనసును చాటుకున్నారు.

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాలయ్య చోటు సంపాదించుకున్న విషయం తెల్సిందే. తాజాగా ఆయనకు సంస్థ ప్రతినిధులు సర్టిఫికెట్ అందించడమే కాకుండా సన్మానం కూడా చేశారు. ఇక ఈ వేదికపై బాలయ్య గురించి ఎంతోమంది ప్రముఖులు మాట్లాడారు. చివరకు బాలయ్య మాట్లాడుతూ.. వరద బాధితులను గుర్తుచేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వర్షం బీభత్సం సృష్టించింది.పంటలు నాశనం అయ్యాయి ముందుగా బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి అంటూ స్పీచ్ మొదలుపెట్టారు.

అనంతరం.. బాలయ్య.. వర్షాలు, వరదల కారణంగా తెలంగాణలో నష్టపోయినవారికి తనవంతు సాయంగా తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ. 50 లక్షలు విరాళంగా ప్రకటించారు. ‘ ఇది ఇప్పుడు చెప్తే అతిశయోక్తి అవుతుందేమో.. అందరు ఉన్నారని చెప్తున్నాను అనుకుంటున్నారేమో కానీ, ఇది నా సొంత బాధ. తెలంగాణలోని జగిత్యాల, కామారెడ్డి జిల్లాలో వర్ష బీభత్సం వలన ఎంతోమంది ప్రాణాలను పోగొట్టుకున్నారు. ఇంకెంతోమంది రైతులు పండించిన పంట నేలమట్టమయ్యింది. వాళ్లందరికీ ఉడతాభక్తిగా నేను సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ. 50 లక్షలు ప్రకటిస్తున్నాను. దాంతో వాళ్ల అవసరాలు తీరవు. ముందు ముందు వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా.. చేస్తాను. ఇంకా ఏది కావాలన్నా నా అభిమానులు కూడా ఉన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా చేస్తారు. ఎలాంటి లాభాపేక్ష అవసరం లేదు.. ప్రజలు ముఖ్యం’ అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

# టైటాన్స్ స్పేస్ మిషన్-2029

## వ్యోమగామి అభ్యర్థిగా మోహన్‌సాయి

- సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ వాసికి గుర్తింపు
- అంతర్జాతీయ శాస్త్రవేత్తలతో కలిసి పనిచేసే చాన్స్
- ‘ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్’లో శాస్త్రవేత్త
- గగన్‌యాన్ అనలాగ్ ప్రయోగాల్లో సేవలు



**హైదరాబాద్-నవభూమి:** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన ఆకుల మోహన్‌సాయి టైటాన్స్ స్పేస్ మిషన్-2029 వ్యోమగామి అభ్యర్థిగా ఎంపికయ్యారు. టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్ (టీఎసఐ) రెండు రోజుల క్రితం ప్రకటించిన 2029 వ్యోమగామి అభ్యర్థుల బృందంలో ఆయనకు చోటు దక్కింది. భారత్ నుంచి ‘ఆస్ట్రోబయోలజీ అండ్ స్పేస్ సైన్స్’లో పట్టభద్రులైన తొలి తరానికి చెందిన ఆయన ఈ ప్రతిష్ఠాత్మకమైన అంతర్జాతీయ బృందంలో తెలుగు రాష్ట్రాల ప్రతినిధిగా నిలిచారు. ఆయన బెంగుళూరులోని ‘ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్’లో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. చంద్రుడిపై మట్టిని అనుకరించే ‘లునార్ సాయిల్ సిమ్యులెంట్స్’లో మొక్కల పెంపకం (సీడ్-టు-సీడ్ సైకిల్)పై పరిశోధనలు నిర్వహిస్తున్నారు.

మోహన్ సాయి పోలండ్ (యూరప్), అరిజోనా (అమెరికా), లద్దాఖ్, రాజస్థాన్‌లో జరిగిన అంతర్జాతీయ, జాతీయ అనలాగ్ వ్యోమగామి మిషన్‌లలో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించారు. గగన్‌యాన్ అనలాగ్ ప్రయోగాల్లో సేవలందించారు.

# ఆర్టీసీ డ్రైవర్లకు విధుల్లో సెల్‌ఫోన్ల నిషేధం!

**హైదరాబాద్-నవభూమి:** ఆర్టీసీ బస్ డ్రైవర్లు బస్సు నడిపే సమయంలో సెల్‌ఫోన్లు వినియోగిం చకుండా నిషేధించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఈ మేరకు సెప్టెంబరు 1 నుంచి 30 వరకు 11 డిపోల పరిధిలో పైలెట్ ప్రాజె క్టుగా నిషేధం అమలు చేయనున్నారు. రోడ్డు భద్రతలో భాగంగా ఆర్టీసీ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. డ్రైవర్లు విధుల్లో ఉన్నప్పుడు ఫోన్లు వినియోగిస్తున్నట్లు విజిలెన్స్ విభాగం తనిఖీల్లో గుర్తించారు. ఈ నేపథ్యంలో డ్రైవర్లు విధుల్లో ఉన్నప్పుడు ఫోన్లు వాడకుండా నెల రోజుల పాటు పైలెట్ ప్రాజెక్టు

## 81 నుంచి పైలెట్ ప్రాజెక్టుగా అమలు

అమలు చేయనుంది.

11 డిపోల పరిధిలో దీన్ని అమలు చేయనుండగా గ్రేటర్ జోన్‌లోని ఫరూఖ్‌నగర్, కూకట్‌పల్లి డిపోల్లో అమలు చేయనున్నారు. డ్రైవర్లు డిపోలకు వచ్చి విధుల్లో చేరిన సమయంలో ఫోన్లను అక్కడి లాకర్లలో భద్రపరచాల్సి ఉంటుంది. సంబంధిత డ్రైవర్లకు అత్యవసర సమాచారం ఇవ్వాల్సి వస్తే ఆయా బస్సుల్లోని కండక్టర్లను సంప్రదించి ఆ సమాచారం అందించేలా చర్యలు చేపడుతున్నారు.

# డ్రగ్స్ కట్టడికి ప్రజా ఉద్యమం రావాలి

- ప్రతి ఇంటి నుంచి ఒకరు కదలాలి: కిషన్‌రెడ్డి
- ఓయూలో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు



**ఉస్మానియా యూనివర్సిటీ-నవభూమి:** మాదక ద్రవ్యాల కట్టడికి ప్రజా ఉద్యమం అవసరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రతి ఇంచి నుంచి ఒకరు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మత్తు పదార్థాల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనకపోతే ఈ సమస్య నుంచి బయటపడలేమని చెప్పారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ లా విభాగం, విజన్-2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ సంయుక్తంగా ఓయూ దూర విద్య కేంద్రం ఆడిటోరియంలో “భారత్‌లో డ్రగ్స్‌పై పోరాటం-న్యాయ, విధాన దృష్టికోణం” అనే అంశంపై శనివారం నిర్వహించిన సెమినార్‌లో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశంగా ఉన్న మనం మాదక ద్రవ్యాల వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతకు చట్టాలపై అవగాహన ఉన్నా మత్తు పదార్థాలకు బానిసలై నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

ప్రస్తుతం ఆధునిక సాంకేతికతతో ఏదైనా సాధించే దశకు చేరుకున్నామని, అయితే మాదక ద్రవ్యాలకు బానిసలైతే, ఏ సాంకేతికత, అభివృద్ధి మనల్ని కాపాడలేవని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. మాదక ద్రవ్యాల కట్టడికి.. పౌర సమాజాన్ని భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వాలు సమగ్ర ప్రణాళికతో పని చేయాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ సూచించారు. మాదకద్రవ్యాలు, మద్యపానం, అవినీతి ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయని.. వీటన్నింటి కట్టడిపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైన యువత వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ హరిచరణ్ అన్నారు.

యువత మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉంటామని శపథం చేయాలని కోరారు. డ్రగ్స్ వినియోగం, పర్యవసానాలపై ఓయూ అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేషరెడ్డి అన్నారు. మన దేశం ఎదుర్కొంటున్న సమస్యల్లో మత్తు పదార్థాల వినియోగం అత్యంత ప్రమాదకరమైనదని తెలిపారు.

# 5 తులాల బంగారు గొలుసుతో విగ్రహ నిమజ్జనం

**హయత్‌నగర్-నవభూమి:** ఇంట్లో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించుకొని, మెడలో 5 తులాల బంగారు గొలుసు వేసి పూజలు చేసిన ఆ కుటుంబసభ్యులు.. ఆ గొలుసు సహా విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. తర్వాత విషయం తెలిసి గగ్గోలు పెట్టారు. తుర్కయంజాల్‌లోని మాసబ్ చెరువు వద్ద శనివారం ఈ ఘటన జరిగింది. వనస్థలిపురం హస్తినాపురం హెచ్‌పీ పెట్రోల్ బంకు వెనుక ఉన్న హెూం ప్రసాద్ అపార్టుమెంటు ప్లాటు నంబర్ 302లో ఉంటున్న గిరిజ, ఆమె కుటుంబసభ్యులు పండుగ రోజు ఇంట్లో వినాయకుడిని ప్రతిష్ఠించుకున్నారు. ఆ సమయంలో ఇంట్లోని 5 తులాల బంగారు గొలుసును వినాయకుడి మెడలో వేశారు. మూడు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శనివారం విగ్రహాన్ని తుర్కయాంజాల్ మాసబ్ చెరువులో నిమజ్జనం చేశారు.

తర్వాత చేతులు కడుక్కొని చెరువు కట్టపైకొచ్చారు. అంతలో కుటుంబంలో ఒకరు బంగారు గొలుసు సంగతి గుర్తుచేయడంతో ఆందోళన చెందిన బాధితులు తుర్కయంజాల్ మునిసిపాలిటీ సిబ్బందికి విషయం చెప్పారు. వెంటనే సిబ్బంది ఎక్స్‌కవేటర్ తీసుకొచ్చి విగ్రహాన్ని బయటకు తీసి.. మెడలో ఉన్న గొలుసును బాధిత కుటుంబానికి అందజేశారు. తమ సొత్తును మళ్లీ తమకు వినాయకుడే ఇప్పించాడని ఆ కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్-నవభూమి** :చిల్కానగర్ డివిజన్ పండుగ వాతావరణంతో కళకళలాడింది.చిల్కానగర్ డివిజన్ లోని సాయిరాం నగర్ కాలనీలు, బీరప్పగడ్డలో అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన గణనాథ మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ భక్తులందరికీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన ప్రసాద వితరణ కార్యక్రమంలో స్వయంగా ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కౌకొండ జగన్, బింగి శ్రీనివాస్, మహమూద్, శ్యామ్ బాలు, గణేష్, మార్క శీను, సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీతారామ చారి, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో 9 రోజుల నుండి జాతీయ క్రీడా దినోత్సవం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 30** : వేడుకల్లో భాగంగా రేపు లిఫిట్ ఇండియా సండే ఆన్ సైకిల్లి కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై సైక్లింగ్ ర్యాలీని ప్రారంభిస్తారు. దాదాపు 1000 మంది సైక్లిస్టులు పాల్గొనే ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొనాలని విజ్ఞప్తి. స్టార్టింగ్ పాయింట్: గచ్చిబౌలి స్టేడియం మెయిన్ గేట్ సమయము: ఉదయం 7:30 గంటలకు

# తెలంగాణలో భారీ అగ్నిప్రమాదం



**రంగారెడ్డి జిల్లా-నవభూమి:** రాచకొండ కమిషనరేట్ బాలా పూర్ పోలీస్ స్టేషన్ పరిధి బాబా నగర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిప్రమాదం జరగడంతో మంటలు దట్టంగా వ్యాపించాయి. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి అగ్నిమాపక అధికారులు చేరుకొని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. స్థానికులని సంఘటన స్థలం నుంచి దూరంగా పంపించి వేస్తున్నారు.అయితే ఈ ప్రమాదంలో ఏలాంటి ప్రాణనష్టం జరగలేదని.. కానీ ఆస్తి నష్టం జరిగిందని పోలీసులు తెలిపారు. ఎంతవరకు ఆస్తి నష్టం జరిగిందనేది తెలియాల్సి ఉంది. ప్లాస్టిక్ కంపెనీ కావడంతో మంటలు త్వరగా వ్యాపించినట్లు తెలుస్తోంది. ఈ కంపెనీలో ఉన్న ప్లాస్టిక్ దానా మంటల్లో కాలి బుడిదైంది. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణం అయింటుందా..? లేదంటే ఇంకా ఏదైనా కారణలు ఉన్నాయా..? అనే పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇటీవల వరుస అగ్ని ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో 125 హార్నెట్ షైన్ 100లను ఆవిష్కరించిన హెూండా మోటర్‌సైకిల్

■ **స్కూటర్ ఇండియా తెలంగాణలో ద్విచక్ర వాహనం కొత్త మోడల్ ధర: హెూండా 125 హార్నెట్ రూ. 1,12,000/- హెూండా షైన్ 100 రూ. 75,950/-**




**ఖైరతాబాద్ ఆగస్టు 30 (నవభూమి ప్రతినిధి):**-హెూండామోటర్‌సైకిల్ స్కూటర్‌ఇండియా(హెచ్ఎంఎస్ఐ) తమ తాజా ద్విచక్ర వాహన ఆవిష్కరణలు - సరికొత్త హెూండా సి బి 125 హార్నెట్ మరియు హెూండా షైన్ 100 డి ఎక్స్. లను హైదరాబాద్ నగరంలో వైభవంగా విడుదల చేసింది. ఈ భారీ ఆవిష్కరణ కార్యక్రమం కూకట్‌పల్లిలోని నెక్సస్ మాల్‌లో హెచ్ఎంఎస్ఐ జోనల్ హెడ్ (సేల్స్) శ్రీ సునీల్ రెడ్డి, డీలర్ భాగస్వాములు, ఏరియా సేల్స్ సర్వీస్ మేనేజర్లు మరియు కస్టమర్ల సమక్షంలో జరిగింది.భారతీయ కస్టమర్ల మారుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా అత్యాధునిక డిజైన్, అధునాతన సాంకేతికత, ఉన్నతమైన సవారీ అనుభవాలను అందించడంలో తమ నిబద్ధతను హెచ్ఎంఎస్ఐ వెల్లడించింది . తదుపరి తరం రైడర్ల కోసం రూపొందించబడిన హెూండా సి బి 125 హార్నెట్, "రైడ్ యువర్ రిజ్" అనే యువత స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్తోంది.

ఇది గోల్డెన్ యు ఎస్ డి ఫ్రంట్ ఫోర్కులు, కీ-ఆన్-ట్యాంక్ ఇగ్నిషన్ సిస్టమ్, యు ఎస్బి ఛార్జింగ్ పోర్ట్ , చురుకైన హ్యాండ్లింగ్ కోసం 5-స్టెప్ అడ్జస్టబుల్ మోనో-షాక్ అబ్జార్బర్ వంటి ఫీచర్లను ఈ విభాగంలో మొట్టమొదటి సారిగా కలిగి వుంది. దాని స్పోర్టీ ఆకర్షణకు తోడు, సి బి125 హార్నెట్ డోర్లి డి ఆర్ ఐ లతో కూడిన సిగ్నేచర్ ట్విన్ ఎల్ ఈ డిడ్‌ల్యాంప్, హై-మౌంటెడ్ టర్న్ ఇండికేటర్‌లు, సౌకర్యవంతమైన నావిగేషన్, కాల్స్ , ఎస్ఎంఎస్ హెచ్చరికల కోసం బ్లూటూత్-అనుసంధానిత హెూండా రోడ్‌సింక్‌తో 4.2-అంగుళాల టి ఎఫ్ టి డిస్ప్లేను కలిగి ఉంది.బ్రాండ్ ఐకానిక్ కమ్యూటర్ వారసత్వం ముందుకు తీసుకెళ్తూ, హెూండా షైన్ 100 డి ఎక్స్. రోజువారీ రైడర్‌ల కోసం రూపొందించిన తాజా , ప్రీమియం డిజైన్‌ను తెస్తుంది. క్రోమ్ గార్నిషింగ్‌తో కొత్తగా స్టైల్ చేయబడిన హెడ్‌ల్యాంప్, బోల్డ్ బాడీ గ్రాఫిక్స్‌తో ఇంధన ట్యాంక్, పూర్తిగా బ్లాక్ ఇంజిన్ గ్రాబ్ రైల్ మరియు క్రోమ్ మఫ్లర్ కవర్ దీనిలో ప్రధాన ఆకర్షణలు. దీని పొడవైన, సౌకర్యవంతమైన సీటు దీనిని రైడర్ , పిలియన్ ఇద్దరికీ సరైన రోజువారీ సహచరుడిగా చేస్తుంది. ఈ భారీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కారా ప్రొడక్షన్స్ నిర్వహించింది.

# ఉప్పల్‌లో గణనాథుని దర్శించి అన్నదానంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ -నవభూమి:**ఉప్పల్ చాకలి బస్తీలో జై దుర్గా భవాని ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శనివారం నాడు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,విఘ్నాలను తొలగించే శ్రీ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. ప్రజలతో కలిసి పండుగలు జరుపుకోవడం ద్వారా స్నేహసంబంధాలు, ఆధ్యాత్మికత పెరుగుతాయి. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచుతాయి" అని పేర్కొన్నారు.స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో వినాయకుడిని దర్శించుకున్నారు. మండప సభ్యులు సమర్పించిన అన్నదానం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించగా, పిల్లలు గణనాథుడి స్తోత్రాలను జపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

■ **బిఆర్ఎస్ నాయకులు**





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 30:(నవభూమి ప్రతినిధి)**జగదిరిగుట్ట డివిజన్ పాపిరెడ్డి నగర్ కు చెందిన వనసర్ల గంగా లక్ష్మి భర్త వెంకట రామన్ (45), అంజయ్య నగర్ కు చెందిన క్రిష్ణ బిట్టు తండ్రి బాలరాజు (17)..127 - రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ కు చెందిన అఫ్రీన్ బేగం భర్త మీర్జా కుదుస్ బెగ్ (43),ఇందిరా గాంధీ నగర్ కు చెందిన భాగ్యలక్ష్మి భర్త గోపాల్ (41) లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు ధనలక్ష్మి (2.00 లక్షలు), కృష్ణ బిట్టు (1.00 లక్షలు), భాగ్య లక్ష్మి (2.00 లక్షలు), అఫ్రీన్ బేగం (2.00 లక్షలు) లకు మంజూరు చేయించి చింతల్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల చేతులమీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధినిసద్వినియోగంచేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు సుధాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ, మెట్ల శీను, జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, శ్రీనివాస్, విత్తనాల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలి

**ఖైరతాబాద్ ఆగస్టు 30 (నవభూమి ప్రతినిధి):**–హైదరాబాద్, – తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ ఆఫీసర్ల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ ( జె ఏ సి. ) హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1, 2025న భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జె ఏ సి హైదరాబాద్ జిల్లా కమిటీ ఛైర్మన్ శ్రీ విక్రమ్ కుమార్, కన్వీనర్ శ్రీ ఎం.బి. కృషణ యాదవ్, కో–కన్వీనర్లు శ్రీ ఎం.ఏ. ఖాదర్, శ్రీ కుర్రాడి శ్రీనివాస్ తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ మహా ధర్నాలో నల్ల దుస్తులు ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమ వివరాలు:
తేది: సెప్టెంబర్ 1, 2025 (సోమవారం)సమయం: మధ్యాహ్నం 3 గంటలకుస్థలం: ఆర్ టి సీ కల్యాణ్ మండపం .వి ఎస్ టి , బాగ్ లింగంపల్లి, హైదరాబాద్. ర్యాలీ: డా. అంబేద్కర్ కాలేజీ వద్ద మధ్యాహ్నం 3 గంటలకు ఉద్యోగులందరూ నల్ల దుస్తులు ధరించి సమావేశమై, అక్కడి నుంచి ర్యాలీగా ఆర్ టి సీ కళ్యాణ మండపానికి చేరుకుంటారు. ధర్నా ప్రధాన ఉద్దేశ్యం మరియు డిమాండ్లు:ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు నేతలు తెలిపారు. సెప్టెంబర్ 1ని లి'పెన్షన్ విద్రోహ దినం'లిగా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ధర్నా ద్వారా మొత్తం 63 ప్రధాన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయనున్నారు. వాటిలో కొన్ని ముఖ్యమైన డిమాండ్లు క్రింది విధంగా ఉన్నాయి: సి పి ఎస్ రద్దు, .ఓ పి ఎస్ అమలు: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (.సి పి ఎస్)ను పూర్తిగా రద్దు చేసి, పాత పెన్షన్ స్కీమ్ ( ఓ పి ఎస్. )ను వెంటనే అమలు చేయాలి. పెండింగ్ డీఏలు: పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగుల ఆరోగ్య పథకం: ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈ హెచ్ ఎస్ )ను పూర్తిస్థాయిలో అమలు చేసి, బిల్లులను సకాలంలో చెల్లించాలి. పెండింగ్ బిల్లులు: ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం నెలకు ?700 కోట్ల పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించాలి. పి హెచ్ సి 51 ఫిట్‌మెంట్‌తో కొత్త పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలి. ప్రమోషన్లు: అన్ని శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను తక్షణమే పూర్తి చేయాలి. యూనిఫైడ్ సర్వీస్ రూల్స్: యూనిఫైడ్ సర్వీస్ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలి. గచ్చిబౌలి ప్లాట్లు: గచ్చిబౌలిలో .టి ఎన్ జి ఓ లకు కేటాయించిన ప్లాట్ల కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి. జి ఓ. 317 సమస్య: జి ఓ . 317 వల్ల ప్రభావితమైన ఉద్యోగులకు న్యాయం చేయాలి. డి ఎస్ సి టీచర్లకు ఓ పి ఎస్: 2003 డి ఎస్ సి. ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు జి ఓ . 57 ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. సస్పెండ్ అయిన ఉద్యోగులు: వివిధ కారణాల వల్ల సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి. ఎం ఈ ఓ పోస్టులు: కొత్త మండలాల్లో మండల విద్యాధికారి ( ఎం ఈ ఓ) పోస్టులను మంజూరు చేయాలి. ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు జీతాలు: 29 రోజుల సమ్మెలో పాల్గొన్న సర్వ శిక్షా అభియాన్ (ఎస్ ఎస్ ఏ.) ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు మంజూరు చేయాలి. ఉద్యమ కార్యాచరణ:ఈ నిరసన కార్యక్రమం తర్వాత, సెప్టెంబర్ 8 నుండి తెలంగాణలోని 33 జిల్లాల్లో చైతన్య యాత్రను ప్రారంభించనున్నట్లు జె ఏ సి నాయకులు తెలిపారు. తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు తమ హక్కులను సాధించుకోవడానికి చట్ట ప్రకారం చేపట్టిన ఈ పోరాటానికి అందరూ సహకరించాలని, నిరసన సభలో నల్ల దుస్తులు ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలపాలని జె ఏ సి. హైదరాబాద్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.



# తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన , బిజినెస్ అడ్వైజరి కమిటీ సమావేశం



**హైదరాబాద్ రిపోర్టర్ (నవభూమి ప్రతినిధి):**–ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూధనా చారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు . తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కి పలు ఆహ్వానాలను అందజేసిన నియోజకవర్గం నాయకులు





**కుత్బుల్లాపూర్ – ఆగష్టు30:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద ఈరోజు పలువురు నియోజకవర్గం పార్టీ నాయకులు, యువకులు మర్యాదపూర్వకంగా కలసి వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమానికి, విఘ్నేశ్వరుడి పూజలలోముఖ్యతిథిగా పాల్గొనాలని ఆహ్వానాన్ని మాజీ ఎమ్మెల్యే కి అందజేయడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలనుస్వీకరించిసానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



**మేడ్చల్ – ఆగష్టు 30:(నవభూమి ప్రతినిధి)**కోదండరామ్ తెలంగాణ ఉద్యమంలో ముందుండి యావత్తు రాష్ట్రాన్ని మేల్కొల్పి ఉద్యమాన్ని నడిపించిన వ్యక్తికి రేవంత్ రెడ్డి ఉస్మానియాలో మాట ఇచ్చి నిలబెట్టుకున్న సందర్భంగా రేవంత్ రెడ్డికి ధన్యవాదములు

# జేఎన్‌టీయూ హెచ్‌లో వ్యవస్థాపకతపై సమీక్షా సమావేశం

■ వ్యాపార, ఆవిష్కరణ కార్యక్రమాలపై వీసీ దృష్టి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 30** : యూనివర్సిటీ క్యాంపస్‌లో వ్యవస్థాపకత, ఆవిష్కరణ, పరిశ్రమ–విద్యాసంస్థల అనుసంధానం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేసేందుకు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ కృషి చేస్తోందని వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న వివిధ విశ్వవిద్యాలయ డైరెక్టరేట్లు, యూనిట్ల డైరెక్టర్లతో ఆయన ఇటీవల ఒక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి, సమీక్షా సమావేశం ఎజెండాను వైస్ ఛాన్సలర్‌కు వివరించారు. యూనివర్సిటీలోని వివిధ డైరెక్టరేట్లైన జేఎన్‌టీయూహెచ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్, డైరెక్టరేట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్, స్టార్ట్ అప్స్, యూనివర్సిటీ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ సెంటర్, మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ ల మధ్య సమన్వయం పెంచి, వాటి లక్ష్యాలను మరింత సమర్థవంతంగా చేరుకునేలా చేయడం ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని రిజిస్ట్రార్ తెలిపారు. విశ్వవిద్యాలయ కళాశాలలు, దాని అనుబంధ కళాశాలల విద్యార్థులలో వ్యవస్థాపకతను ప్రోత్సహించడం, ప్రోత్సాహాన్ని కల్పించడంపై దృష్టి సారించాలని వైస్ ఛాన్సలర్ కోరారు. ఈ సందర్భంగా, ఆయా డైరెక్టరేట్ల కార్యకలాపాలు, విజయాలు, మరియు భవిష్యత్తు సవాళ్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు సమర్పించారు. ఈ సమావేశంలో జే టీబీఐ డైరెక్టర్ డాక్టర్ ఎం. ఆశా రాణి, డీ ఈ ఐ ఎస్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. శ్రీదేవి, యూ ఐ ఐ సి డైరెక్టర్ డాక్టర్ కె. అనిత షీలా, మరియు ఈ డీ సి కో ఆర్డినేటర్ డాక్టర్ కె. నాగ సుజాత పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు మాగంటి గోపీనాథ్

## బిఆర్ఎస్ ఎల్పీవిప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ –ఆగష్టు30:(నవభూమి ప్రతినిధి)**అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఈరోజు ప్రవేశపెట్టిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానంపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం, ప్రజాసేవలో నిబద్ధత గల నాయకుడు మాగంటి గోపీనాథ్ 1983 నుంచి రాజకీయాల్లో ఉంటూ చురుగ్గా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగిన నాయకులు మాగంటి గోపీనాథ్ . పార్టీ నుంచి సభ్యత్వ నమోదు, బూత్ కమిటీల ఏర్పాటు వంటి ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన రెండు మూడు రోజుల్లో పనిని పూర్తి చేసి అందరికీ ఆదర్శవంతంగా పనిచేసిన నాయకుడు మాగంటి గోపీనాథ్ తనను..నమ్ముకున్నవారు,అభిమానులు, కార్యకర్తలను సొంత ఖర్చుతో ఆదుకుని ముందుండి నడిపించిన ప్రజా నాయకుడు గోపీనాథ్ హైదరాబాద్ నగరాభివృద్ధిలో నగరంలోని ఎమ్మెల్యేలను అంతా జట్టుగా ఏర్పాటు చేసి హైదరాబాద్ నగరాభివృద్ధిలో కీలకపాత్ర పోషించి మాలాంటి నాయకులను ప్రోత్సహించిన నాయకులు మాగంటి గోపీనాథ్ 2014లో మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి అసెంబ్లీలో చర్చ జరిగే సమయంలో నీవు బాగా మాట్లాడతావని నన్ను ప్రోత్సహించిన నాయకులు మాగంటి గోపీనాథ్. మాగంటి గోపీనాథ్ బిఆర్ఎస్ పార్టీకి, జూబ్లీహిల్స్ ప్రజలకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించాలని ఆ దేవుడిని కోరుకుంటున్నాను.

## ప్రగతి నగర్ పరిధిలోని పలు వినాయక మండళ్లల్లో అన్నదానం



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 30)**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ పరిధిలోని ఏర్పాటు చేసిన పలు వినాయకుని అన్నదానం నిమ్మార్జన కార్యక్రమంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, నిజాంపేట్ మహిళ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, నిజాంపేట్ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పలు కమిటీ వాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



**కుత్బుల్లాపూర్- ఆగష్టు 30:(నవభూమి ప్రతినిధి)**ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఘనంగా ఫ్రెషర్స్ డే ఉత్సవాలను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్ . మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఉత్సవాలలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలియజేస్తూ అదేవిధంగా మంచిగా చదువుకొని కళాశాలలో మంచి ఉత్తీర్ణత సాధించి కళాశాలకుమంచిపేరుతీసుకురావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యాపకులు ఉపేందర్ ,పరుశురాం, వెంకటేష్, అజిత్ ,మనోహర్, సాయి కృష్ణ, శివశంకర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 30:(నవభూమి ప్రతినిధి)-** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ పరిధిలోని ఏర్పాటు చేసిన పలు వినాయకుని అన్నదాన నిమ్మార్జన కార్యక్రమంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, నిజాంపేట్ మహిళ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, నిజాంపేట్ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పలు కమిటీ వాసులు పాల్గొన్నారు.



## ఉర్దూ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి 100 కంప్యూటర్లు సమకూర్చడానికి, బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అంగీకారం

■ **ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దన్ వెల్లడి**





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 30 :**తెలంగాణ మీడియా అకాడమీ హైదరాబాదులో నిర్వహిస్తున్న ఉర్దూ జర్నలిస్టుల పునఃచరణ తరగతుల ప్రారంభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో రాష్ట్ర జర్నలిస్టులకు ముఖ్యంగా ఉర్దూ జర్నలిస్టుల నైపుణ్యాన్ని పెంచే విధంగా ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని ఉర్దూ జర్నలిస్టుల కోసం ఉర్దూ అకాడమీ ద్వారా సహాయం చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మాతృభాషకు తగినంత ప్రేరణ, ఆదరణ ఇవ్వాలని అన్నారు. యూరప్ ఖండంలోని ఫ్రెంచ్, జర్మనీ, క్యూబా, ఇటలీ దేశాల ప్రజలు ప్రభుత్వం వారి మాతృభాషలో అన్ని కార్యకలాపాలు చేస్తున్నారని అన్నారు. మన రాష్ట్ర అధికారిక భాషలైన తెలుగు, ఉర్దూ భాషలకు మనమంతా ప్రాధాన్యత నిచ్చి అన్ని కార్యకలాపాలు మాతృభాషలోనే చేయాలని తెలిపారు. మీడియా అకాడమీ జిల్లాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నదని, ఇప్పటి వరకు నాగర్ కర్నూల్, సిద్దిపేట, వరంగల్ జిల్లాలలో తరగతులు నిర్వహించామని, హైదరాబాద్ మీడియా అకాడమీ ఆడిటోరియంలో మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల జర్నలిస్టులకు, గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్, 3వ తేదీన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫ్యాక్ట్ చెక్, సైబర్ నేరాలపై ప్రత్యేక వర్క్ షాప్ అకాడమీ నిర్వహిస్తున్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రముఖ ఉర్దూ జర్నలిస్ట్ మాజీద్ మాట్లాడుతూ, జర్నలిస్టులు ఆధునిక టెక్నాలజీని నేర్చుకుంటూ తమ రిపోర్టింగ్లో మెలుకువలు పెంచుకోవాలని అన్నారు. పాత తరంలో జర్నలిస్టు అంటే నిజం తెలిపేవాడు అనే అభిప్రాయము ఉండేదని మెల్లమెల్లగా అది పల్చబడుతున్నదని అన్నారు. కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు సమస్యలు పరిష్కరించాలి

■ **మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హసేన్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 30 :-**స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుండి నేటి వరకు మాల కులాల అందరూ కాంగ్రెస్ పార్టీకి అండదండగా నిలిచినారననితెలిపారుతమరు తెలంగాణ ముఖ్యమంత్రి కావటానికి, కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి తెలంగాణ మాల సమాజం మొత్తం 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉండి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఓటు వేసి గెలిపించినారని, షెడ్యూల్ కులాల వర్గీకరణ అంశం గురించి బిజెపి పార్టీ తెలుగుదేశం పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్సీల అభివృద్ధి అంశాలను పక్కకు పెట్టి తమ అధికార కోసం ఎస్సీలను విడదీయుటకు గౌరవ సుప్రీంకోర్టు నుండి రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అంశాన్ని సూచించిందని చెప్పారుమీరు బిజెపి పార్టీ తెలుగుదేశం పార్టీ ఎజెండాను కాంగ్రెస్ పార్టీ ద్వారా అమలుపరిచినారు ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి గడ్డైన పరిస్థితులు వస్తున్నాయంటే ఈ పరిస్థితులకు తమరే కారణం అని ఆయన భావించవలసి వస్తుందని ఆయన తెలిపారువర్గీకరణ అంశంలో తమరు ఎస్సీల స్థితిగతులను సరియైన అధ్యయనం చేయకుండా లితెలంగాణ రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో అగ్రభాగంలో ఉన్న మాదిగ సమాజాన్ని మీరు తెలుసుకోక, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కులాలలో మాలకుల సమాజం విద్యా ఉద్యోగ రంగాలలో వెనుకబడిన ఉన్నదన్న విషయాన్ని తెలుసుకోకుండా, తొందరపాటుగా వర్గీకరణ చేశారు. లివర్గీకరణ చేసిన మూడు గ్రూపులలో మూడో గ్రూపు రోస్టర్ పాయింట్లు ఎక్కువ చేసి మూడో గ్రూపులో ఉన్న మాల కులాలు అందరికీ విద్య ఉద్యోగ సంక్షేమ రంగాలలో పూర్తిగా అన్యాయం చేశారని ఆయన తెలిపారు లికావున తమరు వెంటనే రోస్టర్ పాయింట్స్ విషయంలో మూడో గ్రూపు లో ఉన్న మాల కుల సమాజం అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మాల కుల సమాజం తరపున మనవి చేయుచున్నాము. కాంగ్రెస్ పార్టీకి మీకు కుడి భుజం గా ఉన్న మాలలను దూరం చేసుకోవద్దని విజ్ఞప్తి చేయుచున్నాములి.

## నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన సురవరం సుధాకర్‌రెడ్డి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 30 :**విద్యార్థి రాజకీయాల నుంచి జాతీయ రాజకీయాల వరకుఎంత ఎత్తుకు ఎదిగినా సురవరం సుధాకర్ రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని వీడలేదు ఏ జెండానుమోయడం గొప్పగా భావించారో చివరి శ్వాస వరకు ఆ జెండా నీడలోనే ఉండటం చాలా అరుదు అలాంటి వారిలో సురవరం సుధాకర్ రెడ్డి ఒకరు సమాజంలో చైతన్యం తీసుకువచ్చేందుకు నిరంతరం శ్రమించిన కమ్యూనిస్టు యోధుడు సురవరం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గోల్కొండ పత్రికతో ఆనాడు సురవరం ప్రతాపరెడ్డి పోరాటం చేశారు మొదటి తరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు మహబూబ్ నగర్ జిల్లాకు వన్నె తెచ్చారు రెండో తరంలో జైపాల్ రెడ్డి, సురవరం సుధాకర్ రెడ్డి జిల్లాకు వన్నె తెచ్చారు సురవరం సుధాకర్ రెడ్డికి మంచి గుర్తింపు ఇచ్చే విధంగా మంత్రివర్గంతో చర్చించి ఒక మంచి నిర్ణయం తీసుకుంటాం ఆనాడు సుధాకర్ రెడ్డి సూచన మేరకు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకున్నాం ప్రజల కోసం పోరాటం చేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది అలాంటివారి చిరునామా తెలంగాణలో శాశ్వతంగా ఉండాలి అందుకే మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టి తెలంగాణ పోరాట స్ఫూర్తిని చాటాం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు చేసుకుంటున్నాం నిత్యం ప్రతిపక్షంగా ఉంటూ ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే కమ్యూనిస్టులు తలచుకుంటే ప్రభుత్వాలు దిగిపోతాయని నేను బలంగా నమ్ముతున్నా కమ్యూనిస్టు సిద్ధాంత పరిధి పెరగాలి కమ్యూనిజమ్ అంటే కేవలం లైబ్రరీలో చదివే పుస్తకం కాదు.. ప్రజల పక్షాన పోరాడే చైతన్యం రాజ్యాంగాన్ని మార్చాలన్న ఆలోచన చేసే వారి నుంచి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి జాతీయ స్థాయి రాజకీయాల్లో సురవరం లాంటి వారి అవసరం ఇప్పుడు ఉంది దేశంలో అధికారంలో ఉన్న వాళ్లు. ఎన్నికల కమిషన్‌ను కూడా భాగస్వామ్యం చేసుకుని అధికారం పదిలపరుచుకోవాలనుకుంటున్నారు వారికి వ్యతిరేకంగా ఉండే ఓట్లను తొలగించాలని ప్రయత్నిస్తున్నారు ఇది దేశ ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం ప్రజాస్వామ్యవాదులారా ఒక సారి ఆలోచించండి నాలుగు నెలల్లో కోటి ఓట్లు పుట్టగలవా? బీహార్ ఎన్నికల్లో ఓట్ల తొలగించి గెలవాలని ప్రయత్నిస్తున్నారు ఓట్ చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు మనమంతా ఏకమై ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉంది విపరీతమైన పోకడలను కట్టడి చేసేందుకు మనమంతా కలిసి కట్టుగా పనిచేయాలని ఈ వేదికగా కోరుతున్నానని సీఎం పేర్కొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినాయక మండపాల సందర్శన

### భక్తులతో కలిసి పూజల్లో పాల్గొని అన్నదానం చేసిన ఎమ్మెల్యే



**ఉప్పల్ -నవభూమి:** డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలో గణేశ్ నవరాత్రులు ఘనంగా జరుగుతున్న వేళ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా పలు వినాయక మండపాలను సందర్శించారు. స్థానిక ప్రజలు, భక్తులు ఎమ్మెల్యే రాకను హర్షధ్వానాలతో స్వాగతించారు. మండపాల్లో పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని భక్తులకు ఆహారం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..గణనాధుడు విఘ్నాలను తొలగించేవాడు. గణేశ్ ఉత్సవాలు మన సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే పండుగలు. ప్రతి ఇంటిలో గణపతి పూజలు భక్తిశ్రద్ధలతో జరుగుతుండటం సంతోషకరం. ప్రజలు ఆనందంగా, శాంతిగా ఉత్సవాలు జరుపుకునేందుకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, రహీం తదితరులు పాల్గొన్నారు.

# గణనాధున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ ఎస్ నాయకులు మొన్నే రాజ్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 30:(నవభూమి ప్రతినిధి)**సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి వేడుకలకు అన్నదాన కార్యక్రమానికి బాబు గౌడ్ ఆహ్వానం మేరకు హాజరై పూజల్లో పాల్గొని గణనాథుడు ఆశీర్వాదం తీసుకున్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజ్ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ రాష్ట్ర బీఆర్ఎస్వీ నాయకులు మన్నె గుణేష్ ముదిరాజ్ ఎస్ ఆర్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకటేష్ శేషాచారి బిఆర్ఎస్ యువ నాయకులు బొలిశెట్టి దుర్గారావు కాపు సంఘం అధ్యక్షులు పాలంకి రామకృష్ణ మాజీ వార్డు సభ్యులు వెంకటస్వామి బాబుగౌడ్ నాని నాగేశ్వరావు శివ సాయి కృష్ణ మురళి శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# రాబోయే రోజుల్లో గూగల్ సహకారం ఎంతో అవసరం: డాక్టర్ మల్లారెడ్డి

**మేడ్చల్ -ఆగష్టు30:(నవభూమి ప్రతినిధి)**హైదరాబాద్ లోని గూగుల్ క్యాంపస్‌లో మల్లారెడ్డియూనివర్శిటితో భాగస్వామ్యంపై కంపెనీ ప్రతినిధులు తో చర్చించిన యువ నాయకులూ డా,చామకూర భద్రారెడ్డి భవిష్యత్తులో గూగుల్ తో సహకార అవకాశాలు వారితో కలిసి సృష్టించగల సానుకూల ప్రభావంపై ఆసక్తిగా ఉందన్నారు.



# మాలలకు జరుగుతున్న అన్యాయంపై అన్ని రాజకీయ పార్టీలు స్పందించాలి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 30 :** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కు వినతి పత్రం సమర్పించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేష్ బాబు మాల సామాజిక వర్గంతో పాటు గ్రూప్ త్రీ లోని 26 కులాలకు ఉద్యోగాలలో ప్రమోషన్లలో న్యాయం జరిగే విధంగా రిజర్వేషన్ చట్టాన్ని సవరించి రోస్టర్ పాయింట్లు కేటాయించాలని ఉద్యోగాల్లో ప్రమోషన్లలో న్యాయం జరిగేలా చూడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి విజ్ఞప్తి చేయడం జరిగింది

గ్రూప్ త్రీ లోని 26 కులాలకు రెండు శాతం రిజర్వేషన్ పెంచాలని రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని మాలలకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాన్ని ఒప్పించి మాల సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగింది ఎస్సీ వర్గీకరణ చేయాలని ఒక కులానికి అన్యాయం జరుగుతుందని చెప్పిన రాజకీయ పార్టీలు ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చేయడం వలన 26 కులాలకు జరుగుతున్న అన్యాయంపై కూడా మాట్లాడాలని అన్ని కులాలకు ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ ఈడబ్ల్యూఎస్ కులాలకు రోస్టర్ పాయింట్ 20 లోపు రోస్టర్ పాయింట్లు కేటాయించారని కానీ మాల సామాజిక వర్గానికి మాత్రమే 22 కేటాయించారు అది కూడా మహిళలకు సంబంధించింది అందువలన మాలలతో పాటు 26 కులాలకు ఉద్యోగాలు రావట్లేదని అలాగే ఉద్యోగస్తులకు ప్రమోషన్ రావట్లేదని కావున 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని ఉద్యోగ అవకాశాలు ఉద్యోగులకు ప్రమోషన్లు వచ్చే విధంగా కృషి చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కి విజ్ఞప్తి చేయడం జరిగింది అలాగే బిఆర్ఎస్ మాజీ స్పీకర్ మధుసూదన చారి కి వినతిపత్రం అందజేశారు

# ప్రత్యేక శ్రద్దతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

- పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగులయ్య
- ఘనంగా భాషిత జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే
- ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ మొగులయ్య
- ఆటపాటలతో అలరించిన విద్యార్థిని విద్యార్థులు




**కుత్బుల్లాపూర్,- ఆగష్టు 30:(నవభూమి ప్రతినిధి)**కెరీర్ టర్నింగ్ పాయింట్ గా ఇంటర్మీడియట్ విద్య కీలకమైన దశ అని, ఈ దశలో విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో చదివితే ఉన్నతమైన ఉజ్వల భవిష్యత్తును కైవసం చేసుకోవడం జరుగుతుందని పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగులయ్య తెలిపారు.




శనివారం ఐడిపిఎల్ క్రాజ్ రోడ్ కు చెందిన భాషిత జూనియర్ కళాశాలలో స్వాగతోత్సవం(ఫ్రెషర్స్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ కిన్నెర మొగులయ్య హాజరై ప్రసంగించారు. ఇంటర్ స్థాయిలో అత్యధిక శ్రద్ధ, కఠిన శ్రమతో మంచి ర్యాంకులు సాధించాలని, ఐఐటి, నీట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బీమ్లా నాయక్పా.టపాడివిద్యార్థులను ఆహుతులను సంతోషపరిచారు. ఈ వేడుకకు ప్రత్యేక అతిథులుగా జబర్దస్త్ ఫేమ్ ఆనంద్, అప్పారావు పాల్గొని హాస్యభరిత నాటికలతో అలరించారు. విద్యార్థిని విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక ఆటపాటలతో అలరించారు. నూతన విద్యార్థులకు సీనియర్లు ఆహ్వానం పలుకుతూ ఉపన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో భాషిత జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ డి సత్యనారాయణ, డైరెక్టర్ టి హేమలత, కరస్పాండెంట్ టి శైలజ, యాజమాన్య సభ్యులు టి శ్రీవిద్య , టి క్రిష్ణ పాల్గొని సహాయ సహకారాలు అందించినకళాశాలసిబ్బంది,తల్లిదండ్రులకు యాజమాన్యం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అప్పుల కోసం ప్రాణాలను పణంగా పెట్టిన దంపతులు

- భార్యాభర్తల ఆత్మహత్య యత్నం
- భర్త మృతి, భార్య ప్రాణాపాయ స్థితి







**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి,.ఆగస్టు 30 :** అప్పుల బారిన పడి ఓ దంపతులు ప్రాణాలను పణంగా పెట్టిన ఘటన నగరాన్ని కలచివేసింది. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్న ఈ విషాద ఘటనలో భర్త ఆళ్ల రామకృష్ణ రెడ్డి (45) మృతి చెందగా, భార్య రమ్యకృష్ణ తీవ్ర గాయాలతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గుంటూరు జిల్లా నుంచి ఇరవై సంవత్సరాల క్రితం హైదరాబాదుకి వలస వచ్చిన ఈ దంపతులు ప్రస్తుతం కెపిహెచ్బి కాలనీ, ఆరో ఫేజ్‌లో నివాసముంటున్నారు. వీరికి పిల్లలు లేరు. రామకృష్ణారెడ్డి మొదట ఉద్యోగం చేశాడు. చాలీచాలని జీతంతో కుటుంబాన్ని గడప లేకపోయాడు. తరువాత రామకృష్ణ వెబ్ ఛానల్‌లో పనిచేసి, ఆన్‌లైన్ కిచెన్ వ్యాపారం ప్రారంభించాడు. అయితే వరుసగా నష్టాలు వచ్చి, అప్పులు ముప్పుగా మారాయి. క్రెడిట్ కార్డులు, బంధువుల దగ్గర చిన్నా చితకా అప్పులు కలిపి మొత్తం దాదాపు రూ.50 లక్షల వరకు చేరాయి. ఈ ఒత్తిడి తట్టుకోలేక దంపతులు ఆత్మహత్యకు ఉమ్మడిగా ప్రణాళికలు రచించారు.

గత వారం రోజులుగా ఆత్మహత్య గురించి ఇద్దరూ చర్చలు జరుపుతున్నట్లు ఏసీపీ రవికిరణ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి భర్త రామకృష్ణ రెడ్డి, పొట్ట చేతులు చివరికి గొంతు భాగంలో కోసుకోగా తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే చనిపోయారు. రమ్యకృష్ణ కూడా చనిపోవాలని ప్రయత్నించినా, ధైర్యం రాకపోవడంతో తీవ్ర గాయాలతో ఉండగానే తన తమ్ముడికి, పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని రామకృష్ణారెడ్డి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. రమ్యకృష్ణను ఆసుపత్రికి తరలించగా.. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతోందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఏసీపీ రవికిరణ్ రెడ్డి తెలిపారు.

# స్వశక్తితో స్టేట్ వెండర్స్‌పై ఎదగాలి: కమీషనర్ వెంకటేశ్ నాయక్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 30:(నవభూమి ప్రతినిధి)**100 రోజుల కార్యక్రమం లో భాగంగా మహిళా పొదుపు సంఘాలు వారు తయారు చేసిన ఫుడ్, చేతివృత్తుల ప్రొడక్ట్స్, అదేవిధంగా స్ట్రీట్ వెండర్స్ తయారుచేసిన ఫుడ్ ఫెస్టివల్, ను మున్సిపల్ కమిషనర్ ఎం వెంకటేశ్వర్ నాయక్ దుండిగల్ వార్డు నందు ప్రారంభించినారు, మహిళలు స్వశక్తితో పైకి రావాలని వారికి కావలసిన బ్యాంకు లోన్లు మున్సిపల్ ఆఫీస్ నుంచి ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని, అదేవిధంగా స్టేట్ వెండర్స్ కి ప్రభుత్వం అందించే సహాయం తీసుకొని స్వశక్తితో ఎదగాలని, సూచించినారు ఈ కార్యక్రమంలో మెప్మా నుంచి సి ఓ మంజుల, మహిళా రిసోర్స్ పర్సన్ శాంతా, రాణి ,అరుణ ,ఆదిలక్ష్మి, నాగమణి, మౌలాబి, నూర్జత్, ఉమా, మహిళా పొదుపు సంఘాల సభ్యులు స్టేట్ వెండర్స్ పాల్గొన్నారు

# విఘ్నేశ్వరుని మండళ్లలో అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిసిసి అధ్యక్షులు కెఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు30:(నవభూమి ప్రతినిధి):**శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో, రాజీవ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు రాష్ట,కె.యం.ప్రతాప్ విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్మాట్లాడుతూ, శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ఆయురారోగ్యాలు అష్టై ఐశ్వర్యాలు.కలిగించాలని వేడుకున్నాన న్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క ప్రకాష్, సత్ గ్యాన్ హై స్కూల్ కరస్పాండెంట్ చింతలమల్లేశం,ఉప్పల భాస్కర్, ఏనుగుల కృష్ణ, ముస్తఫా,నక్క నాగరాజ్, నక్క ఫణీంద్ర, సునీల్, గౌరీష్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఘనంగా గణేశుని నిమజ్జనం

**గుండాల ఆగష్టు 30 నవభూమి:** గుండాల గురుకుల పాఠశాలలో స్కూల్ గణేషుడు మూడు రోజులు ప్రత్యేక పూజలు అందించి శనివారం నిమజ్జనం చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ టీచర్స్ సమ్మక్షంలో మండల కేంద్రంలో భారీ ఊరేగింపు చేసి మల్లన్న వాగులో నిమజ్జనం చేశారు. వెళ్లి రావయ్యా మళ్లీ రావయ్యా అంటూ కేరింతల పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు

# సమాజంలో ఐక్యత, సామరస్యానికి వినాయక చవితి ఉత్సవాలు దోహదం

■ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, ఆగష్టు 30,(నవభూమి న్యూస్):** కాప్రా ప్రెస్ క్లబ్ వినాయక మండపంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాప్రా ప్రెస్ క్లబ్ వినాయక మండపంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డిలు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గణనాథుని ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయి. గణనాథుడు విద్య, విజయాలకు ప్రతీక. ఇలాంటి వేడుకలు జరపడం ద్వారా సమాజంలో సత్సంకల్పాలు పెరుగుతాయి. జర్నలిస్టులు సమాజానికి అద్దం లాంటివారు. ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా ప్రతిబింబిస్తూ, ప్రజాస్వామ్య బలపరుస్తూ ముందుకు సాగుతున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర



నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, కుమారస్వామి ప్రెస్ క్లబ్ సభ్యులు చర్లపల్లి కాలనీల సమాఖ్య సి సిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, బేలిదే అశోక్, పటేల్ నర్సింహులు, ముత్యం ముఖేష్, రామచంద్ర మూర్తి, డి.శ్రీనివాసరావు, గంగి కృష్ణ, ఓ.నర్సింహ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సన్మానిస్తున్న నిర్వాహకులు






**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 30:(నవభూమి ప్రతినిధి)**గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్ కాలనీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,ప్రత్యేక పూజలతో పాటుగా అన్నప్రసాదవితరణచేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బి.జయరాజ్, కే.ఝాన్సీ, ఏ.రవీంద్రబాబు, రిషి స్వామి, ముజాహిద్, అశోక్ రెడ్డి,సలీమ్, సత్యనారాయణ, బ్రహ్మచారి,జాన్సీ,రమేష్,హైమద్,లాజరస్,జయరాజ్, అశోక్ రావు, నర్సింహా గౌడ్,రవి,కృష్ణ,విట్టల్.స్వామి,నాగమణి, సలీమ్ కాక, బసిర్, రిషి స్వామి,జానీ బాషా, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ వైస్ చైర్మన్ కరుణాకర్‌కు క్షమాపణలు చెప్పిన దండుగుల కృష్ణ

■ ఇతరుల ఒత్తిడితోనే తప్పుడు ఆరోపణలు చేశానని వివరణ

■ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు వెనక్కి తీసుకున్నట్లు ప్రకటన



**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 30 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ పై తాను చేసిన ఆరోపణలు అవాస్తవమని దండుగుల కృష్ణ క్షమాపణ చెప్పారు. ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో గత కొన్ని రోజులుగా మట్టి తరలిస్తున్న దండుగుల కృష్ణ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ పై శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. మంకాల కరుణాకర్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయంపై దండుగల కృష్ణ శనివారం వివరణ ఇస్తూ తను చేసినదంతా అసత్య ఆరోపణలని, తన ఫిర్యాదుని వెనక్కి తీసుకోవడం జరిగిందన్నారు. ఇతరుల ప్రోత్బలంతోనే ఆరోపణలు చేశానని తనను ఎవరు దూషించలేదని వివరణ ఇచ్చారు. తాను ఉద్దేశపూర్వకంగా చేయలేదని, ఇలాంటి అసత్య ఆరోపణలు ఇంకెప్పుడూ చేయనని అందరి సమక్షంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ కు బహిరంగ క్షమాపణ కోరుతున్నానని తెలిపారు. ఆయన ప్రతిష్టకు ఎలాంటి భంగం కలిగిన దానికి పూర్తి బాధ్యత తనదేనని చెప్పారు.

# క్రిష్టియన్ మైనార్టీ యువతకు వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ

■ శిక్షణ అనంతరం ప్లేస్‌మెంట్

■ పేరొందిన కన్‌స్ట్రక్షన్ కంపెనీల్లో ఉపాధి

**హైద్రాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 30** :ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు ఉచిత 3- నెలలు నైపుణ్య శిక్షణ. కోర్సెస్: 1."సూపెర్వైసోర్ స్ట్రక్చర్ ", 2. సర్వేయర్" వయస్సు :18నుండి 35 సం/రాలు. చదువు: ఇంటర్ / ఐటీ డిప్లొమా/ ఓపెన్ డిగ్రీ ,పూర్తి చేసినవారు. శిక్షణ తర్వాత ప్రాఖ్యత సంస్థలలో మంచి వేతనంతో ఉద్యోగం.ఆసక్తి ఉన్న అభ్యర్థులు: స్టడీ మెమోస్ ,ఆధార్, రేషన్ కార్డు, కులం, ఆదాయం, బాప్తీసిమ్ సర్టిఫికెట్స్, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్, జిరాక్స్ లు ఒక్క జత, పాస్ ఫోటోలు 5.నోట్: ఉచిత - కోర్స్ ఆసక్తి కలవారు సమాచారం కొరకు కాంటాక్ట్ ఫోన్ నెంబర్లు.అశీ: 9989576865, 9676706414, 8008937800 నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ అధ్వర్యంలో జనరల్ కేటగిరీలో ఈలేదా బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల కోసం 3 నెలల ప్లేస్‌మెంట్ లింక్డ్ పేమెంట్ ఫినిషింగ్ స్కూల్ ప్రోగ్రామ్‌ను కోర్సు ఫీజు 25,000/- రూపాయలతో బీటెక్ మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎం ఈ పి కోర్సును కోర్సు ఫీజు 17,700/- రూపాయలతో 08.09.2025 నుండి ప్రారంభం కానుంది.కోర్స్ అనంతరం లిమిటెడ్ అండ్ పేరుపొందిన కన్స్ట్రక్షన్ కంపెనీలలో ఉపాధి కల్పించబడును.శిక్షణలో చేరడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు సంప్రదించు ఫోన్ నంబర్ వి భార్గవ చారి , టి ఆర్ జి కోఆర్డినేటర్ 7097114947 .

## బిజెపి తెలంగాణ చీఫ్ రామచంద్రరావును సన్మానించిన నిజాంపేట్ బిజెపి నాయకులు బిక్షపతియాదవ్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 30:(నవభూమి ప్రతినిధి)**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి కొల్లి మాధవి ఆహ్వానం మేరకు బాచుపల్లి పూజిత ఎంక్లేవ్ విచ్చేశారు ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రామచంద్ర రావు ని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కు ఆహ్వానించడం జరిగింది.

## పదవీ విరమణ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగష్టు 30::** డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో పలువురు అధికారులు, సిబ్బంది నేడు పదవీ విరమణ చేశారు. సాధారణ పరిపాలన విభాగం జి ఏ డిలో పని చేస్తున్న అదనపు కార్యదర్శులు బండి యాదగిరి, నిర్మల, అరుణ్ కుమార్, ఏ ఎస్ ఓఅశోక్ కుమార్, జమేదార్ అబ్దుల్లా పదవీ విరమణ సందర్భంగా శనివారం నాడు జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సంయుక్త కార్యదర్శి శివ లింగయ్యవారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన అధికారులు అంకితభావంతో పని చేశారని వారిని ప్రశంసించారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచి, అత్యున్నత సేవలు అందించారని అన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది కూడా వారిని ఆదర్శంగా తీసుకొని అంకితభావంతో పనిచేయాలని, సేవా దృష్టితో విధులు నిర్వహించాలని అన్నారు.

## అప్పుల భారం భరించలేక గృహిణి ఆత్మహత్య



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగష్టు 29:** కుటుంబ ఆర్థిక సమస్యలు మానసిక వేదనకు గురిచేసి, ఆఖరికి ప్రాణాలు తీసుకున్నాయి. కుత్బుల్లాపూర్ పరిధిలోని రంగారెడ్డి నగర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికులను కలచివేసింది. బాలానగర్ పోలీసులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం కటక్ జిల్లా పూరణతిగిరియా గ్రామానికి చెందిన బిచిత్ర కుమార్ రౌత్ రంగారెడ్డి నగర్‌లో నివాసముంటున్నాడు. ఆయన మనిషా ఎంటర్‌ప్రైజెస్ పేరిట వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపారం ఊహించిన విధంగా సాగకపోవడంతో అప్పులు పేరుకుపోయాయి. ఈ ఆర్థిక ఇబ్బందులు ఆయనతో పాటు భార్య చిన్మయి రౌత్ (37)ను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. శుక్రవారం ఉదయం భర్త బిచిత్ర టిఫిన్ కోసం బయటకు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు మూసి ఉండటంతో అనుమానం కలిగింది. పలుమార్లు పిలిచినా స్పందన లేకపోవడంతో తలుపులు బలవంతంగా తెరిచాడు. గదిలోకి వెళ్లగానే హృదయాన్ని కలిచివేసే దృశ్యం కనబడింది. సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని వేలాడుతూ కనిపించిన భార్యను వెంటనే పొరుగు వారి సహాయంతో కిందికి దించారు. ఆగిపోయిన గుండె కొట్టుకోవడం కోసం సీపీఆర్ ఇచ్చారు. ఆపై చింతల్‌లోని ప్రణధార ఆసుపత్రికి తరలించగా అప్పటికే వైద్యులు ఆమె మరణించిందని ధృవీకరించారు. ఈ ఘటనతో కుటుంబంలోనే కాకుండా, ఆ కాలనీలో విషాదం అలుముకుంది. కేసు నమోదు చేసిన బాలానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రోప్ స్కిప్పింగ్‌లో శ్రీబిందు, శ్రీసింధులకు జాతీయ అవార్డు

- జాతీయ స్థాయిలో సత్తా చాటిన మంథన్ గౌరెల్లి గ్రామ బాలికలు
- శ్రీబిందు, శ్రీసింధులను సన్మానించిన క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 30 (నవభూమి ప్రతినిధి):** నగరంలోని పికెట్ స్కూల్ లో జరిగిన 54వ జాతీయ స్థాయి అండర్ 19 రోప్ స్కిప్పింగ్ లో నియోజకవర్గానికి చెందిన అక్కా చెల్లెళ్ళు సత్తా చాటారు. 25 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో శ్రీబిందు, శ్రీసింధులు జాతీయ స్థాయి అవార్డు సాధించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని యాచారం మండలం మంథన్ గౌరెల్లి గ్రామానికి చెందిన వీరు జాతీయ స్థాయి అవార్డు పొందారు. ఈ సందర్భంగా వారిని తెలంగాణ రాష్ట్ర క్రీడశాఖమంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలు శనివారం ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటాలని దిశా నిర్దేశం చేశారు. రోప్ స్కిప్పింగ్ పై మక్కువతో అక్కచెల్లెళ్ళు రాణిస్తున్న తీరును ప్రశంసించారు. చిన్నారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు డా జ్యోతిజైపాల్ నాయక్ లను అభినందించారు. బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి క్రీడల్లో రాణిస్తున్న శ్రీబిందు, శ్రీసింధుల ప్రతిభను కొనియాడారు. మునుముందు మరిన్ని పోటీల్లో విజయం సాధించి తల్లిదండ్రులు, పుట్టిన ప్రాంతానికి, రాష్ట్రానిక్ పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్ది వినాయక ప్రాపర్టీ డెవలపర్స్ యాజమాన్యం బలరాం రెడ్డి, శరత్ బాబు తదితరులు ఉన్నారు.

## మేధో సంపత్తి హక్కులపై అవగాహన సదస్సు

### పరిశోధకులకు, అధ్యాపకులకు శిక్షణ






**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగష్టు 30 :** పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో మేధో సంపత్తి హక్కుల ప్రాధాన్యంపై జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించింది. యూనివర్సిటీలోని గోల్డెన్ జూబిలీ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని జేఎన్‌టీయూహెచ్ మరియు తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ వర్క్‌షాప్‌కు ప్రముఖ సంస్థల నుండి నిపుణులు వనరుల వ్యక్తులుగా హాజరయ్యారు.

ఐ సి ఏ ఆర్ మాజీ జాయింట్ డైరెక్టర్ డా. కల్పన సాస్త్రి మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను ఎలా మెరుగుపరచాలో, అందుకు అవసరమైన ఐ పీ మేనేజ్‌మెంట్ వ్యూహాలను వివరించారు. సి ఎస్ ఐ ఆర్, ఐఐసిటి శాస్త్రవేత్త డా. రాజు గుర్రపు పేటెంట్ల రకాలు, వాటిని దాఖలు చేసే విధానం, అప్లికేషన్ ప్రాసెస్ తోపాటు భారతదేశంలో వాటిని వాణిజ్యపరంగా ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలపై వివరంగా ప్రసంగించారు. టీఎస్ సి ఓ ఎస్ టి ప్రాజెక్ట్ అసోసియేట్ సుజాత, మేధో సంపత్తి హక్కులపై ఒక ప్రత్యేక హ్యాండ్స్ ఆన్ సెషన్ నిర్వహించి, పాల్గొన్నవారి సందేహాలను నివృత్తి చేశారు.

ఈ వర్క్‌షాప్‌లో యూనివర్సిటీలోని పర్మనెంట్ ఫ్యాకల్టీ సభ్యులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు (కాంట్రాక్ట్), పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు మరియు జూనియర్ అసిస్టెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని యు సి ఈ ఎస్ టి హెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వి. నరసింహ రెడ్డి ప్రారంభించగా, జేఎన్టిహెచ్ ఐక్యుఏసి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం. వి. ఎస్. ఎస్. గిరిధర్ సమన్వయం చేశారు. ఈ వర్క్‌షాప్ ద్వారా అధ్యాపకులు, పరిశోధకులలో మేధో సంపత్తి హక్కులపై మరింత అవగాహన పెరిగిందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సికింద్రాబాద్ ఆర్చనా ఆర్చిడ్ కాంప్లెక్స్‌లో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సమావేశం



**సికింద్రాబాద్-నవభూమి ప్రతినిధి:** ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానవ హక్కులపై అవగాహన పెంపొందించేందుకు, సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలనే ఉద్దేశంతో సికింద్రాబాద్ అర్చనా ఆర్చిడ్ కాంప్లెక్స్‌లో విశిష్ట సమావేశం మరియు ప్రతిజ్ఞా కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి విద్యా రత్న డాక్టర్ లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త, TRSMA జాతీయ సలహాదారు మరియు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ 34827 విభాగ చీఫ్ ముఖ్య అతిథిగా హాజరై, సభ్యులకు సర్టిఫికెట్లు అందజేసి, ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గ్రామీణ స్థాయిలో అవగాహన పెంచాలని, సమాజంలో శాంతి, విద్య, పర్యావరణ పరిరక్షణ విలువలను వ్యాప్తి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

- సలహాదారు: నాగేందర్ శర్మ
- గవర్నర్: సూర్యకళ
- పాట్రన్: కె.రామ్ మోహన్
- చీఫ్ (యూనిట్ 0795, మల్కాజ్‌గిరి): దుర్గాప్రసాద్
- చీఫ్ (బేగంబజార్): సంగీత
- ఆర్గనైజింగ్ సెక్రటరీ లు: శివ, శ్రీలత, రవికుమార్, వాణి, రామ్ స్వరూప్
- సెక్రటరీలు: శశి ప్రియ, రాము గౌడ్
- జాయింట్ సెక్రటరీ లు: ప్రీతి, మురళి, కృష్ణ, భారివాచారి
- పబ్లిసిటీ ఆఫీసర్: పవన్
- హ్యూమన్ యాక్టివిస్టులు: రామ్ చరణ్, శంకర్ లాల్ (అడ్వ.)

సభ్యులందరికీ సర్టిఫికెట్లు అందజేయడం, ప్రతిజ్ఞ చేయించడం ద్వారా సమావేశం ఉత్సాహభరితంగా సాగింది. సభ్యులు మానవ హక్కుల పరిరక్షణ, సమానత్వం, న్యాయం కోసం కృషి చేస్తామని సంకల్పించారు.

ఈ సమావేశం ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ నిబద్ధత, సేవా భావాన్ని ప్రతిబింబిస్తూ సమాజంలో సానుకూల మార్పుకు దారితీసేలా ఉత్సాహాన్ని కలిగించింది.



# చందానగర్‌కు శారదా పీఠాధిపతి

**- శ్రీ వెంకటేశ్వర ఆలయం వ్యవస్థాపక కార్యదర్శి మూగల ప్రతాప్ రెడ్డిని పరామర్శించిన శ్రీ స్వరూపానందేంద్ర స్వామి**



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 30:** విశాఖ శ్రీ శారదా పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి, పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి చందానగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మూగల ప్రతాప్ రెడ్డిని పరామర్శించారు. అనారోగ్యంతో ఉన్న ప్రతాప్ రెడ్డిని చందానగర్ లోని ఆయన నివాసానికి విచ్చేసిన స్వామీజీలు, పీఠం ముఖ్యులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సముదాయం ప్రధాన అర్చకులు సాయి సుదర్శనం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయన కుటుంబంపై ఉండాలని పీఠాధిపతులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి కుమారులైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మూగల రఘునందన్ రెడ్డి, నాగిరెడ్డి, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను స్వామీజీలు ఆశీర్వదించారు.

# లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వర రావు**

**కెపిహెచ్‌బీ కాలనీలో భక్తి వాతావరణంలో వినాయక నవరాత్రులు**

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 30 :** కెపిహెచ్‌బీ కాలనీ మూడో ఫేజ్‌లో లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో విగ్రహాన్ని ప్రతిష్టాపన చేసి, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వినాయకుని దర్శించుకున్నారు. భక్తి గీతాలు, మంత్రోచ్చరణలతో ప్రాంతం అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వారిని సంఘం సభ్యులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ...వినాయక నవరాత్రులు ప్రతి ఏడాది శ్రద్ధా భక్తులతో నిర్వహిస్తూ, కాలనీలో సాంప్రదాయ ఉత్సవాలను కొనసాగిస్తున్నామన్నారు. ఈ వేడుకలో గాలి రెడ్డి, వెంకట్, కచిన్, జీఎల్‌ఎన్ రెడ్డి, శ్రీధర్, కోటేశ్వరరావు, భాస్కర్, అశోక్, ఆది రెడ్డి, మూర్తి రమణ, మధన్ సింగ్‌తో పాటు లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.



# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్‌లో విద్యార్థి నాయకత్వానికి పట్టాభిషేకం

**హైదరాబాద్-నవభూమిప్రతినిధి:** విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే ఉద్దేశంతో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం బోడుప్పల్ బ్రాంచ్‌లో శనివారం "ఇన్వెస్టిచర్ సెరిమనీ" కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ వేడుక కొత్తగా ఎన్నుకోబడిన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులకు బాధ్యతలు అప్పగించడంతో పాటు, భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దే పాఠశాల లక్ష్యాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పింది.











**బాధ్యతలు స్వీకరించిన విద్యార్థి నాయకులు**

దీపప్రజ్వలన, మార్చ్ పాస్ట్‌తో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం కొత్తగా ఎన్నికైన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు తమ బ్యాడ్జిలను స్వీకరించి, పాఠశాల విలువలను కాపాడుతూ, నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో తమ బాధ్యతలను నిర్వర్తించేందుకు ప్రతిజ్ఞ చేశారు. బి. ఆర్యన్ మరియు జె. వసంత స్కూల్ ప్రిఫెక్ట్ లీడర్లుగా (ఎస్పిఎల్ ) బాధ్యతలు స్వీకరించగా, పి. కార్తిక్ వైభవ్ మరియు బి. శివానందిని డిప్యూటీ ప్రిఫెక్ట్ లీడర్లుగా (డీ ఎస్ పీ ఎల్ ) ఎంపికయ్యారు. వివిధ హౌస్‌లకు కెప్టెన్‌లు, వైస్ కెప్టెన్‌లతో పాటు స్పోర్ట్స్ కెప్టెన్‌లు కూడా తమ పదవులను స్వీకరించారు.

విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన చైర్మన్

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన లోటస్ ల్యాప్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. "పాఠశాల దశలో లభించే నాయకత్వ బాధ్యతలు చాలా అరుదైన అవకాశాలు అందిస్తుందని వివరించారు. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి అలవాట్లు పెంపొందించుకోండి, తద్వారా మీ కుటుంబానికి, సమాజానికి ఆదర్శప్రాయులుగా నిలవాలి" అని ఆయన సూచించారు. అంతకుముందు డైరెక్టర్ కోమటి రెడ్డి అభిషేక్ రెడ్డి... నూతన విద్యార్థి నాయకులను అభినందిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా ఎదిగేందుకు నడవడికను అలవర్చుకోవాలని హెచ్చరించారు. కాగా ఈ కార్యక్రమం నాయకత్వం, సేవాభావం, మరియు క్రమశిక్షణకు పాఠశాల ఇచ్చే ప్రాధాన్యతను మరోసారి స్పష్టం చేసింది.

నాయకత్వం కేవలం ఒక పదవి కాదని, అది ఒక బాధ్యత. విద్యార్థులు, ఉపాధ్యాయులు తనకు రెండవ కుటుంబంలాంటివారని అన్నారు. నిజాయితీ, క్రమశిక్షణతో తన కర్తవ్యాన్ని నిర్వహిస్తా.

**ఎస్‌పీఎల్ బోత్ ఆర్యన్.**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ సక్రమంగా నెరవేరుస్తానని ఆమె వాగ్దానం చేశారు. విద్యార్థులలో చదువుతో పాటు క్రమశిక్షణ, విలువలను పెంపొందించడానికి కృషి చేస్తానని వసంత హామీ ఇచ్చారు. ఈ గెలుపు తనకెంతో సంతోషాన్ని ఇచ్చింది. ౧- ఎస్‌పీఎల్‌గ జటావత్ వసంత.

ఈ పదవి కేవలం గౌరవం మాత్రమే కాదని, ఇది ఒక గొప్ప బాధ్యత అని తెలిపారు. పాఠశాల గౌరవాన్ని నిలబెట్టడానికి నిజాయితీ, క్రమశిక్షణతో కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ౧డి.ఎస్.పి.ఎల్.గా వైభవ్.

ఈ పదవికి ఎంపిక చేయడం గౌరవంగా భావిస్తున్నానని, ఇది కేవలం గుర్తింపు మాత్రమే కాదని, ఒక గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని, నిజాయితీ, క్రమశిక్షణతో పాఠశాల గౌరవాన్ని నిలబెడతా. **- డి.ఎస్.పి.ఎల్.గా శివనందిని.**

ఈ బాధ్యత తనకు గొప్ప గౌరవాన్ని, కర్తవ్యభావాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి కృషి చేస్తా. - స్వచ్ఛ భారత్ కెప్టెన్‌గా డి. రోషన్.

ఈ పదవి కేవలం గుర్తింపు మాత్రమే కాదని, పాఠశాలకు, సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. పరిశుభ్రత మరియు పచ్చదనాన్ని కాపాడటానికి తన వంతు కృషి చేస్తానని, తోటి విద్యార్థులకు ఆదర్శంగా ఉంటా. **స్వచ్ఛ భారత్ వైస్ కెప్టెన్‌గా జి.ఆకాశ్.**

క్రీడలు గెలుపోటములకు మాత్రమే కాకుండా క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని కూడా నేర్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. స్పోర్ట్స్ కెప్టెన్‌గా పాఠశాల క్రీడా రంగాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి చేస్తా.

**- స్పోర్ట్స్ కెప్టెన్‌గా లోకేష్ సోనీ. ఇంకా వారి మాటల్లో**

ఈ. రుద్రేశ్వర్ (స్పోర్ట్స్ వైస్-కెప్టెన్): స్పోర్ట్స్ కెప్టెన్‌కు తోడ్పాటునందిస్తూ, విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని, క్రమశిక్షణను పెంపొందిస్తానని రుద్రేశ్వర్ తెలిపారు. కె. నిరూప్ (డిసిప్లిన్ లీడర్): క్రమశిక్షణే విజయానికి పునాది అని నమ్ముతూ, పాఠశాలలో సమయపాలన, శాంతి, గౌరవాన్ని కాపాడతానని నిరూప్ వాగ్దానం చేశారు. కె. కార్తీక్ (రెడ్ హౌస్ కెప్టెన్): రెడ్ హౌస్ కెప్టెన్‌గా, ప్రతి విద్యార్థి తమ బాధ్యతగా నడుచుకునేలా కృషి చేస్తానని కార్తీక్ పేర్కొన్నారు. వై. నందిని (బ్లూ హౌస్ కెప్టెన్): బ్లూ హౌస్‌ను క్రమశిక్షణతో, ఐక్యతతో ముందుకు నడిపిస్తానని, క్రీడలు, చదువు, సాంస్కృతిక కార్యక్రమాలలో తమ హౌస్ ముందంజలో ఉండేలా చూస్తానని నందిని తెలిపారు. పి. పల్లవి (గ్రీన్ హౌస్ కెప్టెన్): తన హౌస్‌లోని విద్యార్థులందరినీ ప్రోత్సహిస్తూ, జట్టుగా విజయం సాధించడానికి కృషి చేస్తానని పల్లవి హామీ ఇచ్చారు. డి. రితేష్ (యెల్లో హౌస్ కెప్టెన్): యెల్లో హౌస్ సభ్యులలో క్రమశిక్షణ, జట్టు భావన, అంకితభావాన్ని పెంపొందించి, పాఠశాలకు గౌరవం తీసుకురావడమే తన లక్ష్యమని రితేష్ వివరించారు.